# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 373 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 4-3 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## అయోధ్యపై ఉగ్రకుట్ర

- భగ్నం చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ, మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అయోధ్యలోని రామాలయంతోపాటు పలు మతపరమైన సంస్థలపై దాడికి ఉగ్రవాదులు కుట్ర పన్నారు. ఈ కుట్రను గుజరాత్ పోలీసులు భగ్నం చేశారు. గుజరాత్‌కు చెందిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ పోలీసులు హర్యానాలోని ఫరీదాబాద్‌లోగల పాలి ఏరియాలో ఒక టెర్రరిస్టును అరెస్టు చేశారు. అతని నుంచి రెండు గ్రెనేడ్‌లు, విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర ఏజెన్సీలు, ఫరీదాబాద్

-మిగతా 2 లో



## కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం




**కేటాయింపులకు మించి వాడుకుంటున్న ఎపి**

- తెలంగాణ నికర జలాలలకు తీరని అన్యాయం
- కృష్ణా బేసిన్ నుంచి నీటి తరలింపు అడ్డుకోవాలి
- బనకచర్లకు గోదావరి తరలింపుపై కేంద్రానికి ఫిర్యాదు
- గోదావరి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలి
- కేంద్రమంత్రి సిఆర్ పాటిల్తో సీఎం రేవంత్ భేటీ
- పలు అంశాలపై వినతిపత్రం సమర్పణ

**న్యూఢిల్లీ,మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని

-మిగతా 2 లో



## గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన

### గిర్ వణ్యప్రాణి సంరక్షణలో లయన్ సఫారీ

**గాంధీనగర్,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రధాని నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్నారు. ప్రపంచ వణ్యప్రాణి దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రానికి వెళ్లారు. అందులోభాగంగా ఆయన లయన్ సఫారీ చేశారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ

-మిగతా 2 లో




## కాంగ్రెస్ హిందూవ్యతిరేక పార్టీ

- అయోధ్య, కుంభమేళాకు హాజరు కాని నేతలు
- విమర్శలు ఎక్కుపెట్టిన బీజెపీ

**న్యూఢిల్లీ,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కుంభమేళా, అయోధ్య కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలు హాజరు కాకపోవడంపై బీజేపీ మరోమారు విమర్శలు గుప్పించంది. బిజెపి, కాంగ్రెస్ మధ్య మరోసారి మాటల యుద్ధం నడుస్తోంది. ప్రధాని మోడీ గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా కాంగ్రెస్‌పై బీజేపీ మాటల దాడి చేసింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గేలను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించింది.

-మిగతా 2 లో



## కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

- జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం
- తమిళనాడు సీఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు

**చెన్నై,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో జనాభా ప్రాతిపిదికన చేపడితే నష్టపోతామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు

-మిగతా 2 లో


## సెంటీమీటర్ తవ్వడం చేతకాని రేవంత్



- బీఆర్‌ఎస్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటు
- తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు విశ్వ ప్రయత్నాలు
- ఏ ప్రమాదం జరగాకుండా 12 కిలో.మీ తవ్విన చరిత్ర బీఆర్‌ఎస్‌ది : కేటీఆర్

**హైదరాబాద్,మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎస్‌ఎల్‌బీసీలో సెంటీమీటర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని సీఎం, 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్‌ఎస్‌పై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి,

-మిగతా 2 లో




## రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

- విద్యార్థులు 8.45 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు రావాలి
- 1,532 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- 9.96 లక్షల మంది దరఖాస్తు
- కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షణ

-: ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య

**హైదరాబాద్(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య చెప్పారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని వివరించారు. ఈనెల 25

-మిగతా 2 లో




## బీఆర్‌ఎస్‌తో కేంద్ర మంత్రుల లోపాయికారి ఒప్పందం

-తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్

- మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్-మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బీఆర్‌ఎస్‌తో లోపాయికారి ఒప్పందం చేసుకున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని టీపీసీసీ అధ్యక్షులు

-మిగతా 2 లో

## అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ

- ఆనోరా మూవీకి అవార్డులు పంట
- అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపిక



**లాస్‌ఎంజిల్స్,మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమ

-మిగతా 2 లో

# కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం

(మొదటి తరువాయి)

కోరామని స్పష్టం చేశారు. నికర జలాలలను సైతం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన సీఎం.. పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మంత్రి ఉత్తమ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క – సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. కృష్ణా బేసిన్‌లో ఏపీ సర్కార్ ఎక్కువ నీటిని తీసుకుంటోందని, అలా తీసుకోకుండా అడ్డుకోవాలని కేంద్రానికి చెప్పామన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై తమ అభ్యంతరం తెలపగా.. తప్పకుండా జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు. 'తెలంగాణలో గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదు. మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్‌లో గోదావరి విషయంలో వస్తాయి. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలి. అప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం తెలిపారు. 'బనకచర్లపై ఏపీ సర్కార్ ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపుపైనా చర్చించాం. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగాం. మొత్తం ఐదు ప్రాజెక్టులకు నిధులు కోరాం. ఉమ్మడి ప్రాజెక్టులపై టెలిమెట్రీలను త్వరగా ఏర్పాటు చేయాలని అడిగాం. టెలిమెట్రీల ఏర్పాటుకు అవసరమైతే ఏపీ వాటా భరిస్తామని చెప్పాం. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ రిపోర్టు త్వరగా ఇవ్వాలని కోరాం. అలాగైతే మేం చర్యలు చేపడతామని చెప్పాం' అని ఉత్తమ్ మీడియాకు వివరించారు. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకు వెళ్తున్న అధిక జలాలను ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చేప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎటువంటి నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగాని వివరించారు.

# సెంటీమీటర్ తవ్వడం చేతకాని రేవంత్

(మొదటి తరువాయి)

నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదేనని చెప్పారు. మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లయితే, 2005–2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే అన్నారు. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్‌ఎల్‌బీసీ పనులకు రూ.3300 కోట్ల ఖర్చుచేస్తే, బీఆర్‌ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవాచేశారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడున్నరేండ్లలోనే 203 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వినా, ఎస్‌ఎల్‌బీసీ వంటి దారుణ సంఘటన జరిగిన దాఖలా లేవని వెల్లడించారు. రైతులకు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కాకుండా.. గల్లీ నుంచి ఢిల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టి వాటిని అర్ధాంతరంగా గాలికి వదిలేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. చేసిన తప్పును ఒప్పుకోవడం తప్ప ముఖ్యమంత్రి ముందు మరో మార్గం లేదని చెప్పారు. ఈ డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు చైతన్యవంతమైన తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.



# అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ


(మొదటి తరువాయి)

నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక 'ఎ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జోయా సాల్డానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనూజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన 97వ అకాడెమీ అవార్డుల వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆస్కార్ అవార్డుల వేడుకకు వచ్చిన అతిథులతో నటి, వ్యాఖ్యాత అమేలియా డిమో÷–డలెన్‌బర్గ్ చిట్‌చాట్ చేశారు. అరియానా గ్రాండే, సింథియా ఎరివో, డోజా క్యాట్, లిసా, క్వీన్ లతీఫా, రేయ్‌లు తమ ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. సినీరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు ఆస్కార్ అత్యున్నత అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతీ నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషన్ అనుకుంటూ ఉంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు సినీ తారలతోపాటు టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదలైన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్‌తో ముగిసింది.ఇక అనోరా కథ విషయానికొస్తే.. ఇదో వేశ్య కథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే దీన్ని తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడైన కుర్రాడు చదువుకోవడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడా చేసుకుంటాడు. ఈ విషయం తెలుసుకున్న కుర్రాడి తల్లిదండ్రులు.. ఈ పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లి పోతారు. దీంతో వేశ్య ఏం చేసింది..? అతడిని వదిలేస్తుందా..? అనేది మిగతా స్టోరీ. సుమారు 6 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.52 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందించగా.. ఊహించని రీతిలో 41 మిలియన్ డాలర్లు అందుకుని కలెక్షన్లలో రికార్డులు సృష్టించిందీ చిత్రం.ఇక విడుదలకు ముందే ఈ చిత్రం పలు అవార్డులు, రివార్డులు అందుకుంది. 2024 మేలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా.. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతేకాదు కేన్స్‌లో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'పామ్ డి ఓర్' అవార్డును సీన్ బేకర్ అందుకున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా–2024లో కూడా అనోరా చోటు దక్కించుకోవడం విశేషం.

# రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

(మొదటి తరువాయి)

వరకు జరిగే ఈ పరీక్షలు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని అన్నారు. విద్యార్థులు ఉదయం 8.45 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఉదయం తొమ్మిది తర్వాత ఐదు నిమిషాలు ఆలస్యమైనా అంటే 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్ నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం నుంచి 4,88,448 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 5,08,523 మంది కలిపి మొత్తం 9,96,971 మంది విద్యార్థులు దరఖాస్తు చేశారని వివరించారు. వారి కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,532 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 400, ప్రభుత్వరంగ కాలేజీల్లో 242, ప్రయివేటు కాలేజీల్లో 861, స్కూళ్లు, ఇతర కాలేజీల్లో 29 ఉన్నాయని అన్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడం కోసం 1,532 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 1,532 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 29,992 మంది ఇన్విజిలేటర్లు, 72 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, 124 మంది సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించామని వివరించారు. ఇంటర్ బోర్డు నుంచి పరిశీలకులను నియమించామని చెప్పారు.




# అయోధ్యపై ఉగ్రకుట్ర

(మొదటి తరువాయి)

ఎస్‌టీఎఫ్ తో కలిసి సంయుక్తంగా గుజారాత్ ఏటీఎస్ ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టింది. టెర్రరిస్టుల టా÷–గ్గ్÷ట్‌లలో అయోధ్య రామమందిరంపై దాడి చేయడం కూడా ఒకటిగా ఉన్నట్టు పోలీస్ వర్గాలు తెలిపాయి. కాగా ఫరిదాబాద్‌లో అరెస్టయిన టెర్రరిస్టు ఉత్తరప్రదేశ్‌కు చెందిన 19 ఏళ్ల అబ్దుల్ రెహ్మాన్‌గా గుర్తించారు. అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న గ్రెనేడ్‌లను నిర్వీర్యం చేశారు. రెహ్మా?న్‌కు టెర్రరిస్టు సంస్థలతో ఉన్న సంబంధం, అతని టా÷–గ్గ్÷ట్‌కు సంబంధించి మరింత సమాచారం రాబట్టేందుకు పోలీసులు అతడిని గుజరాత్‌కు తరలిస్తు?న్నారు. రెహ్మాన్ అరెస్టుతో భారీ ఉగ్రదాడి కుట్ర భగ్నమైనట్టు పోలీసులు చెబుతున్నారు. కాగా ఉగ్రవాదుల జాడ కోసం గుజరాత్ ఏటీఎస్ చేపట్టిన సెర్చింగ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నట్టు అధికారులు తెలిపారు. అబ్దుల్ రెహ్మాన్ అరెస్ట్ ద్వారా అయోధ్య రామాలయంపై దాడికి కుట్ర పన్నినట్లు బయటపడటంతో అయోధ్యలో హై అలర్ట్ ప్రకటించారు. ముఖ్యంగా రామాలయం దగ్గర భద్రతను పటిష్టం చేశారు.

# గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన

(మొదటి తరువాయి)

అధికారులు ఉన్నారు. భూమిపై ఉన్న అపురూపమైన జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ప్రపంచంలోని ప్రజలంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాబోయేతరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వన్యప్రాణులను సంరక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా మోదీ ఆదివారం రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీ కాంప్లెక్స్‌లోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం వంతారాను, సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం సాసన్‌లోని రాష్ట్ర అటవీశాఖ అతిథిగృహమైన సిన్హ్ సదన్‌లో బస చేశారు. సోమవారం తెల్లవారుజామున గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్నం గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయమైన ససన్ గిర్‌లో నిర్వహించనున్న నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ (ఔఃచిఒ) కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ఇందులో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, వన్యప్రాణి సంరక్షణకు కృషి చేస్తున్నట్లు పలు ఎన్‌జీవోల ప్రతినిధులు పాల్గొనున్నారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని ససన్‌లోని అటవీ సిబ్బందితో సంభాషించనున్నట్లు సమాచారం. ఆసియాటిక్ సింహాలను సంరక్షించే లక్ష్యంతో ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,900 కోట్లకు పైగా నిధులు మంజూరుచేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం.. ఆసియాటిక్ సింహాలు గుజరాత్‌లోని గిర్ అడవుల్లో దాదాపు 30,000 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయి.

# కాంగ్రెస్ హిందూవ్యతిరేక పార్టీ

(మొదటి తరువాయి)

2024లో అయోధ్య రామాలయ ప్రారంభోత్సవానికి వారు హాజరకాలేదు. 2025లో మహా కుంభమేళాకు కాంగ్రెస్ నాయకులు హాజరుకాలేదని.. వాళ్లంతా హిందూ వ్యతిరేకులని బీజేపీ ధ్వజమెత్తింది. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఫొటోలు పెట్టి విమర్శలు చేసింది. రాహుల్ గాంధీ కుటుంబం మొత్తం హిందూ మతాన్ని వ్యతిరేకిస్తుంది. వారు బాబర్ నిర్మించిన మసీదుకు మూడుసార్లు వెళ్లారు కానీ రాముడి ఆలయంలో శ్రీరాముని దర్శనం కోసం వెళ్లలేదు. రాహుల్ గాంధీ తరచుగా రాయ్‌బరేలికి వెళ్తారు. కానీ ఆయన ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా జరిగే ప్రదేశానికి వెళ్లలేకపోయారు. ఇది కేవలం 2 గంటల రెండు నిమిషాల 120 కి.మీ. దూరంలో ఉంది' అని బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి పేర్కొన్నారు ఇక హిందీ పోస్టులో బీజేపీ మరో విమర్శ చేసింది. 'శతాబ్దాల పోరాటం మరియు నిరీక్షణ తర్వాత అయోధ్యలో ఒక గొప్ప రామాలయం నిర్మించబడింది. మోడీ చేతుల మీదుగా జనవరి 22, 2024న రామ్‌లాలా ప్రాణ ప్రతిష్ట జరిగింది. కానీ ఆలయ నిర్మాణాన్ని ఎప్పుడూ వ్యతిరేకించే కాంగ్రెస్, రాహుల్ గాంధీ ఆహ్వానం అందుకున్న తర్వాత కూడా వేడుకకు హాజరు కాలేదు. కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును సంతృప్తి పరచుకోవడానికి హిందువుల మనోభావాలను ఎప్పుడూ దెబ్బతీస్తుంది' అని బీజేపీ పేర్కొంది. బీజేపీ విమర్శలను మల్లికార్జున ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే ఖండించారు.

# కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి' అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. 'పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది' అని వ్యాఖ్యానించారు.

### బీఆర్‌ఎస్‌తో కేంద్ర మంత్రుల లోపాయికారి ఒప్పందం

(మొదటి తరువాయి)

మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో గెలిచిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఏనాడైనా ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసి నిధులు తీసుకొచ్చారా? అని ప్రశ్నించారు. కేంద్ర వైఖరి కారణంగానే మెట్రో పనులు నత్తనడకన సాగుతున్నాయని తెలిపారు. మూసీ ప్రక్షాళనకు కేంద్రం సహకరించడం లేదని విమర్శించారు. వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ గురించి కూడా రాజకీయాలు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. ఆదిలాబాద్, భద్రాచలం, నిజామాబాద్ ఎయిర్ పోర్టులు పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తుచేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం సహకరించలేదని బీజేపీ కేంద్ర మంత్రులే చెబుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి అన్ని విధాల సహకరిస్తున్నా వారే రాజకీయాలు చేస్తున్నారన్నారు.

## తెలుగు పంచాంగం 4/3/2025,మంగళవారం



సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:35
సూర్యాస్తమయం: సాయంత్రం 6:19
చంద్రోదయం: ఉదయం 9:27
చంద్రాస్తమయం: రాత్రి 10:49
తిథి:
పంచమి - మార్చి 3 సాయంత్రం 6:02 నుండి మార్చి 4 మధ్యాహ్నం 3:16 వరకు
షష్టి - మార్చి 4 మధ్యాహ్నం 3:16 నుండి మార్చి 5 మధ్యాహ్నం 1:39 వరకు
నక్షత్రం:
అశ్విని -మార్చి 3 ఉదయం 6:39 నుండి మార్చి 4 ఉదయం 4:29 వరకు
భరణి - మార్చి 4 ఉదయం 4:29 నుండి మార్చి 5 ఉదయం 3:30 వరకు
శుభ సమయాలు:
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:04 నుండి 12:51 వరకు
అమృత కాలం: ఉదయం 10:21 నుండి మధ్యాహ్నం 11:49 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:58 నుండి 5:46 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: మధ్యాహ్నం 3:23 నుండి సాయంత్రం 4:51 వరకు
యమగండం: ఉదయం 9:32 నుండి 11:00 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 9:45 నుండి 10:33 వరకు, మధ్యాహ్నం 2:24 నుండి 3:11 వరకు
వర్జ్యం: సాయంత్రం 4:54 నుండి 6:21 వరకు

# పచ్చబడ్డ పాలమూరుకు చిరునామా కేసీఆర్

**-దీనికి పండిన పంటలు, పండించిన రైతులే సాక్ష్యం**

**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి, మార్చ్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** పచ్చబడ్డ పాలమూరుకు చిరునామా కెసిఆర్ అని చెప్పడానికి పండిన పంటలు పండించిన రైతులే సాక్ష్యమని తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సింగిరెడ్డి అన్నారు.

రూ.వెయ్యి లేదా రూ.1200 కోట్ల నిధులు ఇచ్చి నాలుగైదు నెలలు పనిచేస్తే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయి రైతాంగానికి సాగునీరు అందుతుంది పాలమూరు రంగారెడ్డి పనులు ఆపి ప్రభుత్వం చోద్యం చూస్తున్నది పాలమూరును పూర్తి చేసి నిబద్దత, చిత్తశుద్దిని చాటుకోవాలి అబద్దాలు చెప్పడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారింది ప్రభుత్వ సభకు, పార్టీ సభకు తేడా తెలియని వారు మన పాలకులు కావడం దౌర్భాగ్యం కేసీఆర్ గారిని తిట్టాలి అనుకుంటే పార్టీ సభ పెట్టుకో .. ఎలాగూ తిట్టడానికే కదా సభలు పెట్టేదిచెప్పిందేంటి, చేయాల్సిందేమిటో వదిలేసి వెళ్లిన చోటల్లా అబద్దాలు చెప్పడమే సీఎం రేవంత్ దినచర్యగా మారింది గత ప్రభుత్వం మీద, కేసీఆర్ మీద అభాండాలు వేయకపోతే రేవంత్ దినం గడవడం లేదు అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటింది. అయినా కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడం మీద, పాలన మీద దృష్టి పెట్టడం లేదు ఇందిరాగాంధీ హయాంలో దేశంలో ప్రతి విషయానికి విదేశీహస్తం అని ఆరోపణలు చేసేవారు తర్వాత అది హస్యాస్పదంగా మారి పత్రికల్లో కార్టూన్లు వచ్చే పరిస్థితి ఏర్పడిందిదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అంతిమంగా మహాత్మాగాంధీ నాయకత్వం వహించిన తర్వాతనే అందుకే ఆయన జాతిపిత అయ్యాడు .. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీ ఆరేళ్లు జైలు జీవితం గడిపితే జవహర్ లాల్ నెహ్రూతొమ్మిదిన్నరేళ్లు జైలు జీవితం గడిపారునెహ్రూ ప్రధాని అయిన తర్వాత ఆయన హయాంలో దేశంలోని అనేక అంశాలలో వారి పాత్ర విస్మరించలేనిది

దేశంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న వారు గాంధీ మహాత్ముడు, జవహర్ లాల్ నెహ్రూను ఎంతో చిన్నగా చేసి చూయిస్తున్నారు ... స్వాతంత్ర్య ఉద్యమంలో వారి పాత్ర లేదు కాబట్టి తమను తాము పెద్దగా చేసుకోవడానికి గాంధీ, నెహ్రూలను చిన్నగ చేసి చూయిస్తున్నారు తెలంగాణ ఉద్యమంలో పాత్ర లేనివారు, వ్యతిరేక పార్టీలను మోసిన వారు కేసీఆర్ ని చిన్నగ చేసి చూపే ప్రయత్నం చేస్తున్నారుతెలంగాణ వచ్చింది కేసీఆర్ వల్లనే అని ఏపీ ప్రజలే చెబుతారు ప్రతి దానికి కేసీఆర్ ని నిందిస్తే సమయం వచ్చినప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తాంవనపర్తి పర్యటనలో జిల్లాకు కొత్తగా ఒరిగింది ఏమీ లేదు .. వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు అని డబ్బా కొట్టుకుంటున్నారు కేసీఆర్ హయాంలో కొత్త జిల్లాలు ఏర్పడ్డాయి.అక్కడ జరిగినఅభివృద్ధి పనులకే తిరిగి శంకుస్థాపన చేయడం సిగ్గు చేటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వనపర్తికి మెడికల్ కళాశాల మంజూరు చేశారు .. మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు.అవి ఇప్పుడు నిర్మాణంలో వివిధ దశలలో ఉన్నాయి .. వాటికి తిరిగి శంకుస్థాపన చేయడం విడ్డూరంవెనకటికి ఎన్ని లెంకల వ్యవసాయం అంటే 101 అన్నాడట .. ఏది అని అడిగితే మా దొరది 100 నాది ఒకటి అన్నాడటరూ.550 కోట్లతో మెడికల్ కళాశాల మంజూరు చేసింది గత ప్రభుత్వం .. కొత్తగా రహదారులు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శ్రీకారం చుట్టడాన్ని స్వాగతిస్తున్నాం రూ.21 కోట్లతో ఐటీ టవర్ కు కేటీఆర్ శంకుస్థాపన చేస్తే దాని శిలాఫలకం పగలగొట్టి తిరిగి సీఎంతో శంకుస్థాపన చేయడం సమంజసమా ? అసలు ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారు ? నిఘా విభాగం అధికారులు ఏం చేస్తున్నారు ? సీఎంఓ అధికారులు ఏం పనిచేస్తున్నారు ?

గత ప్రభుత్వంలో మొదలుపెట్టిన వనపర్తి బైపాస్ రోడ్డు, పెబ్బేరు రోడ్డు పనులను నిలిపివేశారు రూ,120 కోట్ల ఎస్ డీ ఎఫ్ పనులను నిలిపివేశారు .. దానికి చెందిన అన్ని సాక్ష్యాలు ఉన్నాయి వనపర్తికి తలమానికం అయిన రాజప్రసాదాన్ని రాజు రాజా రామేశ్వర్ రావు ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలకు ఇచ్చి అప్పటి ప్రధాని నెహ్రూ ద్వారా ప్రారంభింపచేశారు ఆ తర్వాత అది ప్రభుత్వ కళాశాలగా మారింది ఉమ్మడి రాష్ట్రంలో వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఎంతో ప్రాచుర్యం పొందింది .. అక్కడ చదివిన వారు ప్రపంచ దేశాలలో ఉన్నారు. శిథిలావస్థకు చేరిన కళాశాల, కళాశాల వసతిగృహాల నిర్మాణం కోసం కేటీఆర్ తో రూ.22 కోట్లతో శంకుస్థాపన చేశాం ,వనపర్తికి జేఎన్ టీయూ ఇంజనీరింగ్ కళాశాల వచ్చి మూడేళ్లు అవుతుంది .. మొదటి దశలో ఏడు కోట్ల పనులు చేపట్టాం .. రెండో దశ పనులను ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేసింది దేశంలోనే తొలిసారి బీసీ వ్యవసాయ డిగ్రీ కళాశాలలు కేసీఆర్ ని ఒప్పించి కరీంనగర్, వనపర్తిలో ఏర్పాటు చేశాం .. వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టాలను సవరించి వీటిని ఏర్పాటు చేశాం అది ఇప్పటికీ అద్దె భవనంలోనే కొనసాగుతుంది ..అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా దానికి కనీసం భవనం నిర్మించే ప్రయత్నం చేయడం లేదు

వనపర్తిలో జరిగిన మార్పులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాతనే అన్న విషయం రేవంత్ రెడ్డికి తెలియదా ? అప్పుడు రేవంత్ తిరిగిన రహదారులు ఎలా ఉన్నాయి ? ఇప్పుడు ఎలా ఉన్నాయి ?

వనపర్తిలో నిర్మించిన 3200 డబల్ బెడ్రూం ఇండ్లు నిర్మించింది కనిపించలేదా ? కలెక్టరేట్ భవనం, ఎస్పీ కార్యాలయం, వనపర్తి రహదారుల విస్తరణ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాల నిర్మాణాలు కనిపించ లేదా ? రాష్ట్రానికి ముఖ్యమంత్రి లాగా కాకుండా రాజకీయ పార్టీలో రెబల్ కార్యకర్తలా రేవంత్ వ్యవహరిస్తున్నాడు

2014 తెలంగాణ ఏర్పాటుకు ముందు పాలమూరులో అంతకుముందు జూరాల ప్రాజెక్టు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని ఎల్లూరు కింద 12 వేల ఎకరాలకు మినహా పాలమూరులోని ఏ ప్రాజెక్టు నుండి సాగునీళ్లు ఇవ్వలేదు ఆ తర్వాత జొన్నలబొగుడ, గుడిపల్లి పంప్ హౌస్ లు పూర్తి చేసి సాగునీళ్లు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వంలోనే కాంగ్రెస్ వల్ల దేశానికి, రాష్ట్రానికి నష్టం జరిగింది అని చెప్పి బీఆర్ఎస్ లో చేరి మంత్రి అయిన జూపల్లి క్రిష్ణారావు, తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత కేసీఆర్ హయాంలో అసలు ఏ పని జరగలేదు అని అంటున్నాడు

తెలంగాణ ఉద్యమంలో 14 ఏండ్లు, ఆ తర్వాత తొమ్మిదిన్నరేళ్లు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా, ఐదేళ్లు మంత్రిగా పాలమూరు అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పనిచేశాం అలాంటి మమ్మల్ని రాజకీయాలు కలుషితం చేశాం అని చెప్పడం ఆశ్చర్యకరం తనకు చిన్నారెడ్డి ఆదర్శం అని రేవంత్ రెడ్డి చెప్పుకున్నాడు .మరి చిన్నారెడ్డికి ఏఐసీసీ ఇచ్చిన టికెట్ అమ్ముకున్నారని చిన్నారెడ్డే చెప్పారు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి ఎన్నేళ్లయింది ? డీసీసీ కార్యాలయాన్ని జూపల్లి క్రిష్ణారావు తగులబెట్టింది వాస్తవం కాదా ? వనపర్తి సభలో రూ.500 సిలిండర్ వస్తుందా ? అని రేవంత్ అడిగితే రావడం లేదని సభలోనే మహిళలు చేతులు ఎత్తి చెప్పారు ఒక్క వనపర్తి నియోజకవర్గంలోనే 15,185 మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉంది కొన్నాళ్లక్రితం జిల్లాల ఏర్పాటుకు హేతుబద్దత లేదు అని, ఒక్క నియోజకవర్గంతో జిల్లాను ఏర్పాటు చేస్తారా ? అని వనపర్తి జిల్లాను ఉద్దేశించి రేవంత్ రెడ్డి ఎగతాళిగా మాట్లాడాడు నిన్న వనపర్తి వెళ్లిన రేవంత్ రెడ్డి పశ్చాత్తాపం ప్రకటించాలికేసీఆర్ ను ఒప్పించి రూ.50 కోట్ల రామన్నగట్టు రిజర్వాయర్ నుసాధించుకున్నాం.దానికి శంకుస్థాపన కూడా జరిగింది .. ఇప్పుడు ఈ ప్రభుత్వం దానికి మళ్లీ జీఓ విడుదల చేసింది డాక్టర్ బాలకిష్టయ్య వనపర్తికి విశేష సేవలు అందించారు .. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి అక్కడి క్రీడా ప్రాంగణానికి ఆయన పేరు పెట్టడం జరిగింది .. ఆయన ఆసుపత్రి సమీపంలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయించారు ... తెలంగాణ వచ్చిన తర్వాత జిల్లా ఆసుపత్రిలో డాక్టర్ బాలకిష్టయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది అని అభివృద్ధి పునాదులు వేసింది మేమే .. పనులు చేసింది మేమే.మీరు కొత్తగా పేరు తెచ్చుకోవాలి అనుకుంటే పనులు చేసి చూయించండి

కాంగ్రెస్ పార్టీ కక్ష్యపూరిత రాజకీయాలు చేస్తుంది తెలంగాణ అభివృద్ధి ఆకాంక్షతో పనిచేశాం .. అదే ఆలోచనతో పనిచేస్తాం

తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్ తదితరులు.

## డాక్టర్ అబ్బయ్యకి పితృ వియోగం



**ఇబ్రహీంపట్నం,మార్చి 03(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాచారం మండల కేంద్రంలో ప్రముఖ డాక్టర్ అబ్బయ్య తండ్రి, ఎల్లయ్య మృతి చెందిన సమాచారం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, కంబాలపల్లి భరత్ కుమార్, క్రిస్టియన్ సంఘం రాష్ట్ర నాయకులు చెరుకూరి రాజు, నియోజవర్గ జర్నలిస్టు సంఘం అధ్యక్షులు సురమోని సత్యనారాయణ పార్థ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పొలమోని రామకృష్ణ, సిపిఎం నాయకులు పగడాల యాదయ్య, అలంపల్లి నరసింహ,బిఆర్ఎస్ పార్టీ, తలారి మల్లేష్, నాయకులు అఖిలేష్ గౌడ్, సాయి గౌడ్, తదితరులున్నారు.

## మీ టెన్త్ పాసే...నాకు బర్త్ డే గిఫ్ట్

**- తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి**



**కేశంపేట, మార్చ్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, తమ బర్త్ డే సందర్భంగా టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. సోమవారం, మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ, వేముల నర్వ, కేశంపేట, నిరుద వెల్లి, కాకునూర్, కొండారెడ్డి పల్లి, ఎక్లాస్ ఖాన్ పేట్, కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ చదువుతున్న విద్యార్థులతో పాటు కేశంపేట కస్తూర్బా గాంధీ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్ లను అందజేశారు. తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థులు టెన్త్ బోర్డు ఎగ్జామ్స్ పాస్ కావడమే నాకు మీరు ఇచ్చే బర్త్ డే గిఫ్ట్" అని పేర్కొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, సమయాన్ని వృధా చేయకుండా చదువుకోవాలని, బోర్డ్ ఎగ్జామ్స్ ఆడుతూ పాడుతూ రాయాలని సూచించారు. ఒత్తిడికి లోను కాకుండా పాఠ్యాంశాలు నేర్చుకోవాలని వివరించారు. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుందని, రేపటి భవిష్యత్ విద్యార్థులే అని ప్రేరణ నింపారు. విద్యార్థుల మధ్య తన జన్మదినాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అంతకుముందు విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేశారు. జన్మదిన సందర్భంగా విశాల శ్రావణ్ రెడ్డిని ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.

# మాడుగుల గ్రామంలో దొంగ ఇసుక రవాణా





**- రెండు ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు**

**మాడుగుల, మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాడుగుల పోలీస్ స్టేషన్ SHO ఆదేశాల మేరకు, మాడుగుల పోలీస్ సిబ్బంది రాజశేఖర్ రెడ్డి మరియు రాజేందర్ గస్తీ నిర్వహిస్తుండగా, రెండు ట్రాక్టర్లు అనుమానాస్పదంగా కనిపించాయి. వాటిని చెక్ చేయగా, ట్రాక్టర్ ట్రాలీల నిండా ఇసుక నింపబడి ఉండటం గుర్తించారు. ట్రాక్టర్ డ్రైవర్లు ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నారని పోలీసులు గుర్తించారు. మొదటి ట్రాక్టర్ టీఎస్07జేఎన్5714, డ్రైవర్ ఎండి. షఫీయన్ (24) మరియు యజమాని ఎట్టిల్ల కృష్ణయ్య (40), **నివాసం:** అందుగుల గ్రామం. రెండవ ట్రాక్టర్ ఇంజన్ టీజీ11ఏ0474, ట్రాలీకి నెంబర్ లేదు, డ్రైవర్ కొప్పుల నిరంజన్ (38) మరియు యజమాని ఇరబోని శ్రీను (40), **నివాసం:** అందుగుల గ్రామం.
పోలీసులు ఇద్దరు వ్యక్తులను మరియు ట్రాక్టర్లను ట్రాలీలతో సహా పోలీస్ స్టేషన్ కి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తెలంగాణ కోటి వృక్షార్చన వాల్ పోస్టర్ ఆవిష్కరించిన రాకేష్ మోహన్ డోబ్రియల్




హైదరాబాద్, మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

హైదరాబాద్ లోని అరణ్య భవన్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ముఖ్య అడవి సంరక్షణ అధికారి రాకేష్ మోహన్ డోబ్రియల్ టీఎస్ఎస్వో తలపెట్టిన తెలంగాణ కోటి వృక్షార్చన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాకేష్ మోహన్ డోబ్రియల్ మాట్లాడుతూ, రాష్ట్రం మరియు దేశం పచ్చబడాలన్న సంకల్పంతో గ్రీన్ తెలంగాణ చాలెంజ్ చేస్తున్న తెలంగాణ కోటి వృక్షార్చన కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు. ప్రతి ఒక్కరు ఐదు మొక్కలు నాటాలని, మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించడం కూడా మన బాధ్యత అని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించి, కాలుష్యాన్ని పారదోలాలని, ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని, రాష్ట్రాన్ని ఆకుపచ్చని తెలంగాణగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు. విద్యార్థులు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని టీఎస్ఎస్ఓ లక్ష్మీ నివాస్ పిలుపును ఇచ్చారు. కార్యక్రమంలో రఘు ముదిరాజ్, సుధాకర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేసిన

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి





**గోపాల్ పేట, మార్చ్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** గోపాల్ పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామంలో ప్రభుత్వ ఆస్పత్రిని, వెటర్నరీ ఆస్పత్రులను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని రికార్డ్ బుక్ లను తనిఖీ చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటలను పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు పౌష్టికాహారం పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు చక్కగా చదువుకొని పాఠశాలకు , గ్రామానికి మంచి గుర్తింపు తేవాలని తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమానికి 57 ఫిర్యాదులు



**రంగారెడ్డి, మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 57 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 34, ఇతర శాఖలకు 23, మొత్తం 57 దరఖస్తులు అందాయి. జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహసీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బూతు జోకులు ప్రతిభ అనుకుంటున్నారా..?

### – యూట్యూబర్ అలహాబాదియాపై సుప్రీం అసహనం

హైదరాబాద్,మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఇటీవల 'ఇండియాస్ గాట్ లేటెంట్ షోలో బూతు వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాది%యి%కు సుప్రీం చీవాట్లు పెట్టింది. హాస్యం కోసం పబ్లిక్ షోలలో బూతు జోకులు వేయడం ప్రతిభ అనుకుంటున్నారా.? అని మందలించింది. అదే సమయంలో ఆయన తన 'ది రణ్‌వీర్ షో ను పున్నప్రారంభించడానికి సర్వోన్నత న్యాయస్థానం అనుమతించింది. అయితే తన షోలో చేసే ప్రసారాలు మన సామాజిక నిబంధనలకు లోబడి ఉండాలని సూచించింది. ఏదైనా ప్రోగ్రామ్‌లో ప్రసారం చేయకూడని అంశాల గురించి, అందుకు సంబంధించిన నియమ నిబంధనల గురించి ప్రభుత్వం ప్రచారం చేయాలని సూచించింది. తన 'రణ్‌వీర్ షో' పున్నప్రారంభానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ రణ్‌వీర్ అలహాబాదియా దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు పైవిధంగా స్పందించింది.

## నేడు కల్వకుర్తి ప్రభుత్వ ఐటిఐలో జాబ్ మేళా



**కల్వకుర్తి, మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జయమ్మ తెలిపారు. సోమవారం ఆమె పేర్కొన్న ప్రకారం, ఐటిసి ఫుడ్ ప్రాసెసింగ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## పాఠకులకు గమనిక:




**మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.**

**మమ్మల్ని సంప్రదించడానికి:**

**ఇమెయిల్:** neelagiriexpress@gmail.com

**సంప్రదింపు నెంబర్: 9705770909**

**మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.**

మీ గొంతుకకు మేమే వేదిక – నీలగిరి ఎక్స్‌ప్రెస్!

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### -ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి, మార్చ్ 3(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు వచ్చిన సందర్భంగా, ఆదరించిన ప్రతి ఒక్కరికి, ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ములకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు అని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సభ విజయవంతం పై పత్రికల విలేకరులతో లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టింది కొండారెడ్డి పల్లెలో అయినా తన బాల్యమంతా చదువు వనపర్తి లో జరిగినందువల్ల వనపర్తి తో పెన వేసుకున్న బంధంతో పెద్ద ఎత్తున చరిత్రలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు వచ్చి తన బాల్య జీవితంలో గడిపిన క్షణాలను గుర్తు చేసుకున్నారనీ అన్నారు. ఏ స్థాయిలో ఉన్న తన స్నేహితులను, తను చదివిన పాఠశాలను, కాలేజ్ ని మరవలేదని నా ప్రతిపాదన పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేశారని మెగా రెడ్డి తెలిపారు. వనపర్తి మాజీ ఎమ్మెల్యేలు జయరాములు, బాలకృష్ణయ్య లు వనపర్తి నియోజకవర్గానికి చేసిన వారు చేసిన సేవలు గుర్తింపుగా నేను ప్రతిపాదించిన వెంటనే ముఖ్యమంత్రి వెంటనే చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు ఇచ్చారని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ హబ్ కు మాజీ ఎమ్మెల్యే జయరాములు పేరు, ప్రభుత్వ గవర్నమెంటు జనరల్ ఆస్పత్రికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకృష్ణయ్య పేరు పెట్టడం శుభసూచకం అన్నారు. ఈ సభలో ముఖ్యమంత్రి కి కొన్ని ప్రతిపాదనలు పెట్టడం జరిగిందనీ, వాటన్నింటినీ మంజూరుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అందులో ప్రధానంగా వనపర్తి లో ఉన్న ప్రభుత్వ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ హాస్టల్ భవనాల కోసం సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ను ఆధునికరించాలని, వనపర్తి పట్టణానికి, పెబ్బేరు మున్సిపాలిటీకి సీసీ రోడ్లు, డ్రైనేజీ లు కొరకు నిధులు ఇవ్వాలని కోరానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అన్నారు. వనపర్తి లో ఆర్టీవో కార్యాలయము, జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయము, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు కొన్ని ప్రైవేటు భవనాల్లో ఉన్నాయని వాటన్నిటికీ ప్రభుత్వ భవనాలు నిర్మించడానికి ఇప్పటికే ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు.వనపర్తికి భవిష్యత్తులో ఇంకా ఏమి చేయాలి అనేది మాకు తెలుసని అన్నిటిని చేసి చూపిస్తామని అన్నారు, వనపర్తి అభివృద్ధి పరుస్తూ ఉంటే కొంతమంది మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కడుపులో కత్తెరలు పెట్టుకొని నటిస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో వనపర్తి లో అభివృద్ధి పేరిట విధ్వంసం జరిగిందని మెగా రెడ్డి అన్నారు. విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ చందర్, కాంగ్రెస్ సమన్వయకర్త సతీష్, మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పెబ్బేర్ శ్రీనివాస్ గౌడ్, సురేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్స్ వెంకటేష్, శరవంద, రవి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిత్య, దేవన్న నాయుడు కలవర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డి పై విమర్శలను ఖండిస్తున్నాం

### – బీజేపీ నేత డి. నారాయణ



వనపర్తి, మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

సోమవారం బీజేపీ వనపర్తి జిల్లా కార్యాలయంలో జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో, బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని విమర్శించడం తగదని, కిషన్ రెడ్డి సిద్ధాంతాల కోసం పనిచేసే నాయకుడని, ఆయన మీలాగా పదవుల కోసం జెండాలు కండువాలు మార్చలేదని నారాయణ అన్నారు. ఆదివారం వనపర్తి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1000 కోట్ల నిధుల పేరుతో హంగామా చేసినప్పటికీ, ప్రభుత్వం శంకుస్థాపనలు మాత్రం ?550 కోట్లకే పరిమితమయ్యాయని విమర్శించారు. పనులు ఎంత కాలంలో పూర్తి చేస్తారో చెప్పకపోవడం విడ్డూరమని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని విమర్శించడం బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని, కిషన్ రెడ్డి సాధారణ రైతు కుటుంబం నుంచి ఢిల్లీ స్థాయికి ఎదిగారని, రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని పార్టీల కండువాలు మార్చిన చరిత్ర నీదని, ఓటుకు నోటు కేసులో ఏ క్షణంలోనైనా తీర్పు వస్తే జైలుకు వెళ్లాల్సిన నీవు కిషన్ రెడ్డి మీద విమర్శలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ంవంత్ రెడ్డి ఎస్ఎల్బీసీ టన్నెల్‌లో 8 మంది శ్రమజీవుల ఆచూకీ లేక వారం రోజులైనా బాధ్యతగల ముఖ్యమంత్రి సందర్శించడానికి సమయం దొరకలేదని, మీరు చేసిన 550 కోట్ల అభివృద్ధి పనులలో కేంద్ర వాటా ఉందని గుర్తుంచుకొని మాట్లాడాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం లేకపోతే ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టే దమ్ము కాంగ్రెస్ పార్టీకి లేదని, రైతు రుణమాఫీకి పదివేల కోట్లు అప్పుకు కేంద్ర ప్రభుత్వ గ్యారెంటీ కోసం కిషన్ రెడ్డి ఇంటికి పోయి బతిమిలాడిన విషయాన్ని మరిచిపోవద్దని అన్నారు.

కిషన్ రెడ్డి లేకపోతే మామునూరు ఎయిర్పోర్ట్, రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణభాగం, హైదరాబాద్ మెట్రో, గిరిజన విశ్వవిద్యాలయం, రామగుండం ఎరువుల కర్మాగారం, పసుపు బోర్డు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటయ్యాయని గుర్తుంచుకొని మాట్లాడాలని, కిషన్ రెడ్డిపై చేసిన విమర్శలకు వెంటనే బేసరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, జిల్లా కోశాధికారి బాసెట్టి శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కుమార్, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు గడాల గోపీనాథ్ యాదవ్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నవీన్ చారి, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు

**-ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**



హైదరాబాద్, మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, యాసంగి సాగు నీటి సరఫరా, నీటిపారుదల శాఖ పనితీరు పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. శాంతి కుమారి మాట్లాడుతూ, యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు కీలకమని, అధికారులను అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా పంట పొలాలకు అందేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని ఆదేశించారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి డిమాండ్ అనుగుణంగా సాగు నీరు విడుదల చేయాలని, రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సూచించారు. ఇతర ప్రాజెక్టుల కింద పంట పొలాలకు సాగు నీరు అందించాలని, ఎత్తిపోతల పథకాలు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ అమలు అవుతుందని తెలిపారు. సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నిషేధం కోసం ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి, టాస్క్ ఫోర్స్ తనిఖీలు నిర్వహించాలన్నారు.

# రైతులకు సాయం చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

ఆమనగల్, మార్చ్ 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) ఆమనగల్ మండల కేంద్రంలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన 25 మంది రైతులు గత కొన్ని రోజులుగా వారి వ్యవసాయ పొలాలకు సరియైన ట్రాన్స్‌ఫార్మర్ లేకపోవడం లేదా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కి సాంకేతిక సమస్యలతో పంటలకు నీరు అందించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని కలసి తమ సమస్యలను వివరించగా, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెంటనే స్పందించి రూ. 46,000 ఖర్చు చేసి ట్రాన్స్‌ఫార్మర్ సాంకేతిక సమస్యలను మరమ్మతులు చేయించి రైతుల



కష్టాలను తీర్చారు. ఈ సందర్భంగా రైతులు, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, తాను ఒక సాధారణ రైతు కుటుంబంలో నుండి వచ్చానని, రైతుల కష్టాలు తెలిసిన వాడినని, ఎక్కడ అన్నదాతకు ఆపద ఉన్న తనకు సాధ్యమైనంత మేరకు వారికి అండగా ఉండాలని ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు ఎండి ఖాదర్, దుండు కృష్ణ, చెన్నయ్య, కొండల్, చంద్రయ్య, అల్లాజి, జంగయ్య, అంజయ్య, ఈదన్న, పర్వతాలు, అంజయ్య, మల్లేష్, రమేష్, చాటు జంగయ్య, వెంకటయ్య, కావలి రమేష్, కావలి సీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాగ్ నివేదికపై స్పందించిన టీపీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్

**- కేసీఆర్ పాలన ఏకపక్షం - రూ. 2.88 లక్షల కోట్ల అనుమానాస్పద లావాదేవీలు**



హైదరాబాద్, మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): తెలంగాణలో కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నివేదికపై టీపీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ ఘాటుగా స్పందించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన ఏకపక్షంగా సాగిందని, రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం నిధులను ఖర్చు చేసిందని ఆయన విమర్శించారు. పారదర్శకత లేకుండా నిధులను అనుమతుల్లేకుండా వెచ్చించడం, ఆర్థిక నియంత్రణలు పాటించకుండా నిర్ణయాలు తీసుకోవడం భారీ అవినీతికి దారి తీసింది అన్నారు.

**కాగ్ నివేదికలో వెలుగులోకి వచ్చిన సంచలన విషయాలు**

కాగ్ నివేదిక ప్రకారం, కేసీఆర్ హయాంలో రూ. 2,88,811 కోట్ల విలువైన అనధికారిక లావాదేవీలు జరిగినట్లు తేలింది. ప్రభుత్వ ఖర్చులను కేబినెట్ ఆమోదం లేకుండా నిర్వహించడం, ఆడిటింగ్ వ్యవస్థను కాదని నిధులను వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా భారీ మొత్తాలను ఖర్చు చేయడం వంటి అంశాలు నివేదికలో ప్రస్తావించబడ్డాయి. అప్పటి ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత లేదన్న ఆరోపణలకు ఈ నివేదిక మరింత బలాన్ని ఇస్తోంది.

**సమగ్ర విచారణ జరపాలి - బాలాజీ డిమాండ్**

కాగ్ నివేదికను తేలిగ్గా తీసుకోవడం క్షమించరానిదని బాలాజీ సింగ్ వ్యాఖ్యానించారు. ప్రజల నిధులను అనుమతుల్లేకుండా ఎలా ఖర్చు చేశారు? దీనికి బాధ్యులెవరు? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విచారణలు ఒకటి లేదా రెండు సంవత్సరాల్లో పూర్తవ్వాలి, లేదంటే ఇలాంటి ఆర్థిక దుర్వినియోగాలను నిర్లక్ష్యం చేసే ధోరణి మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**-ప్రజాధనం అంటే ప్రజల నమ్మకం**

ప్రభుత్వానికి ప్రజలు చెల్లించే పన్నుల రూపంలో సమకూరే నిధులు ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి మాత్రమే వినియోగించాల్సిన బాధ్యత ఉందని బాలాజీ సింగ్ గుర్తుచేశారు. అలాంటి నిధులను పారదర్శకంగా, కేబినెట్ చర్చల ద్వారా, నిపుణుల సలహాలు తీసుకుని, రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే ఖర్చు చేయాలనే నిబంధనలు పాటించాలి. ప్రభుత్వం నిర్వహించే ఆర్థిక లావాదేవీలు ప్రశ్నించలేని విధంగా ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు.

**"రాజకీయ ప్రయోజనంతో స్పందించలేదు"**

కాగ్ నివేదికపై తన వ్యాఖ్యలు రాజకీయ ప్రతీకారంతోనో, ప్రత్యర్థులను టార్గెట్ చేసేందుకోనో కాదని బాలాజీ స్పష్టం చేశారు. ప్రజాధనం ప్రభుత్వాలకు తాత్కాలిక అధికారం మాత్రమే, దాన్ని బాధ్యతారహితంగా ఖర్చు చేయడం తీవ్రంగా అభ్యంతరకరమని అన్నారు. ఇకపై ప్రభుత్వ పరిపాలన రాజ్యాంగ నిబంధనలకు లోబడి సాగాలని, నిబంధనలకు విరుద్ధంగా ప్రజాధనం ఖర్చు చేసే దుర్నీతికి తావివ్వకూడదని హితవు పలికారు.

కాగ్ నివేదిక వెలుగులోకి తెచ్చిన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ఎలా స్పందిస్తుంది? కేసీఆర్ హయాంలో జరిగిన అనధికారిక లావాదేవీలపై విచారణలు ప్రారంభమవుతాయా? అన్నదానిపై ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# ఎల్.ఆర్.ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి


**- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**



రంగారెడ్డి, మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) ఎల్.ఆర్.ఎస్. కు దరఖాస్తు చేసిన వారు మార్చి 31లోగా క్రమబద్ధీకరణ రుసుము చెల్లిస్తే 25% రాయితీ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో జిల్లా కలెక్టర్, ఎల్.ఆర్.ఎస్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అక్రమ లేఔట్ లోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తీసుకొచ్చిన ఎల్.ఆర్.ఎస్.ను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, మండల మరియు మున్సిపాలిటీ స్థాయిలలో ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు అక్రమ లేఅవుట్ల యజమానులతో సమావేశం నిర్వహించి ప్రతి ప్లాట్ దారునికి ఎల్.ఆర్.ఎస్.ను సద్వినియోగం చేసుకునేలా చేయాలని సూచించారు. ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, ఆడియో రికార్డింగ్ చేసే స్వచ్ఛ ఆటోల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించారు. ఎల్.ఆర్.ఎస్. రుసుము మార్చి 31, 2025 లోపు చెల్లిస్తే 25% తగ్గింపు ఉంటుందని లబ్ధిదారులకు అవగాహన కల్పించి, పెద్ద ఎత్తున చదివి వినియోగం చేసుకునేలా చేయాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు, లే అవుట్లకు సంబంధించి మండల స్థాయిలో రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖలు పరిశీలించి, దరఖాస్తులను డిస్పోస్ చేయాలని సూచించారు.

# లయన్స్ సేవలు ప్రశంసనీయం

**- కడ్తాల సీఐ శివప్రసాద్**



కడ్తాల్, మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో కడ్తాల బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ జూలూరి రమేష్, సునీత వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన అంబలి కేంద్రాన్ని కడ్తాల్ సీఐ శివ ప్రసాద్, లయన్స్ క్లబ్ కార్యదర్శి దోనాదుల మహేష్ తో కలిసి ప్రారంభించారు. సీఐ శివ ప్రసాద్ మాట్లాడుతూ, నియోజకవర్గ స్థాయిలో లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయమని అన్నారు. వేసవిలో ప్రయాణికుల సౌకర్యార్థం బాటసారుల కోసం ఏర్పాటుచేసిన అంబలి కేంద్రాలు వారు చేసే సేవలకు నిదర్శనమని ప్రశంసించారు. అంబలి కేంద్రానికి సహకరిస్తున్న దాతలను అభినందించారు.

# ఆస్తి కోసం తల్లిని హత్య చేసిన తనయుడు



హైదరాబాద్,మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

నవమాసాలు మోసి కనిపెంచిన తల్లిని కనికరం ఓ కసాయి హత్య చేశాడు. ఆస్తి కోసం కన్నతల్లినే కర్కశంగా కత్తితో పొడిచి చంపాడు. వివరాల్లోకి వెళ్తే... తెల్లాపూర్ దివినో విల్లాస్‌లో నివాసముం టున్న రాధిక (52) ను ఆమె కొడుకు కార్తీక్ రెడ్డి సోమవారం ఉదయం ఆస్తి కోసం తల్లితో గొడవ పడ్డాడు. ఈక్రమంలో తల్లిపై కత్తితో దాడి చేసి ఎనిమిదిసార్లు పొడిచాడు. గమనించిన స్థానికులు రాధికను హుటాహుటిన హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ రాధిక మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కార్తిక్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, నిందితుడు మత్తు పదార్థాలు సేవిస్తూ, మద్యానికి బానిసైనట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పోసాని కృష్ణమురళికి 10 రోజుల రిమాండ్

-నరసరావుపేట కోర్టు ఆదేశాలు



నరసరావుపేట,మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

సినీ నటుడు పోసాని కృష్ణమురళికి నరసరావుపేట కోర్టు 10 రోజుల రిమాండ్ విధించింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయనపై తెదేపా నేత కిరణ్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో పోసానిని అదుపులోకి తీసుకున్న పల్నాడు పోలీసులు సోమవారం సాయంత్రం నరసరావుపేట కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతడికి మార్చి 13 వరకు రిమాండ్ విధించడంతో గుంటూరు జైలుకు తరలించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పోసానిపై 17 కేసులు నమోదయ్యాయి. ఇటీవల అరెస్టయి ప్రస్తుతం రాజంపేట జైలులో ఉన్న పోసానిని అక్కడి ఉన్నతాధికారుల అనుమతితో పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీసులకు అప్పగించారు. క్రైమ్ నెంబర్ 142/2024 కింద పోసానిపై నరసరావుపేట టూ టౌన్ పీఎస్‌లో 153, 504, 67 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నరసరావుపేట పోలీసులకు అప్పగించే ముందు పోసానికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే, పోసానిపై మరో కేసు నమోదైంది. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పుత్తూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

# మామిడి సీజన్ పై చిలుక మధుసూదన్ రెడ్డి సమీక్ష సమావేశం



ఇబ్రహీంపట్నం, మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బాటసింగారంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం మామిడి సీజన్ కి సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహించింది. బాటసింగారం పండ్ల మార్కెట్లో మామిడి దిగుమతులు, ఎగుమతులు జరుగుతుండటంతో, వ్యాపారస్తులు, సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ సిబ్బందితో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తామని, రైతులు, వ్యాపారులు, అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటామని తెలిపారు. అదనంగా, రైతులకు విశ్రాంతి, వైద్య సేవలు, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ వంటి విషయాల్లో జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో స్థానిక సీఐ అంజిరెడ్డి, ట్రాఫిక్ సీఐ గట్టుమల్లు, ఫైర్ స్టేషన్ సీఐ యాదగిరి, మార్కెట్ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎల్ శ్రీనివాస్, ఇతర అధికారులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్‌పై నరేష్ దండు ప్రశ్నలు

"ప్రకటనలకే పరిమితమైన మోడీ మానసపుత్రిక"



నరేష్ దండు




హైదరాబాద్, మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

దేశవ్యాప్తంగా భారీ ప్రచారం పొందిన స్వచ్ఛ భారత్ అభియాన్ ఆచరణలో కనిపించకపోవడంపై సామాజిక కార్యకర్త నరేష్ దండు తీవ్ర విమర్శలు చేశారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం ప్రజల జీవితాల్లో మార్పు తేవడం మరిచిపోయి, గోడల మీద రాతలు, పత్రికల ప్రకటనలు, మన్ కీ బాత్ ప్రసంగాలకు మాత్రమే పరిమితమైందని ఆయన ఆరోపించారు.

**స్వచ్ఛ భారత్ ఎక్కడ ఉంది?**

"స్వచ్ఛ భారత్ మోడీ మానసపుత్రిక అని చెప్పుకున్నారు. కానీ ఆ కార్యక్రమం నేలమీద ఎక్కడా కనిపించడం లేదు" అని నరేష్ నిలదీశారు. దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు ఖర్చు చేశామని చెప్పుకుంటూ, వాస్తవంలో మార్పు ఏమిటి? ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం అందిందా? లేక ఇది కేవలం ప్రచార ముసుగుగా, ప్రజల నుంచి పన్నుల రూపంలో డబ్బు వసూలు చేసే మార్గంగా మారిపోయిందా? అంటూ ఆయన ప్రశ్నలు సంధించారు.

**ఈ వైఫల్యానికి బాధ్యత ఎవరిది?**

స్వచ్ఛ భారత్ పూర్తిగా విఫలమైన ప్రాజెక్ట్ అయితే, దానికి బాధ్యత ఎవరిది?" అని నరేష్ నిలదీశారు. కేంద్ర ప్రభుత్వమా? రాష్ట్ర ప్రభుత్వమా? లేక ప్రజలదేనా? అన్న విషయంపై స్పష్టత అవసరమని వ్యాఖ్యానించారు. "ప్రతి ఒక్కరు – దేశ ప్రధానినుంచి, ప్రజల వరకు – ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు బాధ్యత వహించాలి" అని సూచించారు.

**ప్రచారం కాదు, నిజమైన అమలు కావాలి**

స్వచ్ఛ భారత్ ఒక ఎన్నికల నినాదంగా మిగిలిపోకూడదని, ఇది ప్రజల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకురాగల కార్యాచరణతో ముందుకు సాగాలని నరేష్ దండు స్పష్టం చేశారు. ప్రభుత్వాలు ప్రకటనల కోసం కాకుండా, నిజమైన అమలుకు ప్రాధాన్యం ఇవ్వాలి అని హితవు పలికారు.

# వేయిమంది ఉద్యోగులను తొలగించనున్న ఓలా ఎలక్ట్రికల్




ముంబై, మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహనాల సంస్థ ఓలా ఎలక్ట్రిక్ ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకునేందుకు సిద్ధమవుతోంది. నష్టాలను పూడ్చుకునేందుకు కాంట్రాక్టు ఉద్యోగులతో కలిపి సుమారు 1,000 మంది వరకు సిబ్బందికి లేఆఫ్ ఇవ్వాలని ప్రణాళికలు వేస్తోందని 'బ్లూమ్‌బెర్గ్' తన కథనంలో పేర్కొంది. ప్రొక్యూర్‌మెంట్, కస్టమర్ రిలేషన్స్, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సహా పలు విభాగాల్లో ఈ కోత ఉండనున్నట్లు సమాచారం. ఐదు నెలల వ్యవధిలో ఓలా (క్రైజీ) నుంచి ఇలాంటి వార్తలు రావడం ఇది రెండోసారి. గత నవంబర్‌లో 500 మంది సిబ్బందిని ఓలా ఎలక్ట్రిక్ తొలగించింది. ఇటీవల ప్రకటించిన త్రైమాసిక ఫలితాల్లో ఓలా ఎలక్ట్రిక్ రూ.564 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే. గతేడాది ఇదే త్రైమాసికంలో ప్రకటించిన రూ.376 కోట్ల నష్టంతో పోలిస్తే నష్టాలు మరింత పెరగడం గమనార్హం. పెరిగిన పోటీ కారణంగా ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, సేవా లోపాలను సరిదిద్దేందుకు పెద్దమొత్తంలో ఖర్చు చేయడం వంటివి ఇందుకు కారణమయ్యాయి. అలాగే నెట్‌వర్క్ విస్తరణలో భాగంగా 800గా ఉన్న స్టోర్ల సంఖ్యను ఓలా ఎలక్ట్రిక్ 4 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. విద్యుత్ వాహన విభాగంలో మార్కెట్ లీడర్‌గా ఉన్న ఓలా ఎలక్ట్రిక్‌పై ఇటీవల కాలంలో ఫిర్యాదులు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా విక్రయానంతర సేవల విషయంలో పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్‌కు 10వేలకు పైనే ఫిర్యాదులు రావడం, దీనిపై సెంట్రల్ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ విచారణకు ఆదేశించడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. దీంతో స్టోర్లు పెంచక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే లాభదాయకతలోకి వచ్చేందుకు కంపెనీ లేఆఫ్‌లు ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కంపెనీ షేరు విలువ 52 వారాల కనిష్ఠానికి చేరింది. ఎన్ఎస్ఈలో షేరు విలువ 5 శాతం క్షీణించి రూ.54 వద్ద కదలాడుతోంది.

# బురద మట్టిలోనే కార్మికులు

- మరో నాలుగు రోజులు పట్టే అవకాశం?
- ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గంలో మూడు షిఫ్టులుగా రెస్క్యూ టీములు
- ఉబికి వస్తున్న నీరు, బురదతో పనులకు ఆటంకం
- సమస్యగా టీబీఎం మిషన్
- మరమ్మతులు పూర్తికాని కన్వేయర్ బెల్ట్
- సహాయక బృందాల అధికారులతో సమీక్ష
- ఇప్పటికీ కేంద్రం పాత్ర నామమాత్రమే!
- ఇక రోబోలతో పనులు



మహబూబ్‌నగర్ మార్చి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదం జరిగి పది రోజులైంది. రెస్క్యూ టీమ్‌లు మూడు షిఫ్టుల్లో దాదాపు 300 మందికిపైగా కార్మికులతో రాత్రీ పగలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నా.. ఉబికి వస్తున్న నీరు, బురదతో పనులకు ఆటంకంగా మారింది. టన్నెల్‌లో ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని తొలగించేందుకు కన్వేయర్ బెల్టు పనులను వేగవంతం చేసినట్లు అధికారులు తెలిపారు. టీబీఎం మిషన్‌ను గ్యాస్ కట్టింగ్ ద్వారా తొలగించడం, తునకలను బయటకు పంపడం కష్టసాధ్యంగా మారింది. ప్రమాదకరంగా మారిన ఈ సొరంగంలో కార్మికులు, అధికారులు పనిచేయడం రిస్క్‌తో కూడిన పని. దీంతో ఇక నుంచి రోబోలను ఉపయోగించి మట్టిని తొలగించేందుకు ప్రయత్నాలు చేయనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పనులు జరిగితే కార్మికులను బయటకు తీసే అవకాశముంది. అయితే సొరంగం పనుల్లో కేంద్ర ప్రభుత్వ పాత్ర నామమాత్రంగానే కనిపిస్తోంది. తెలంగాణ నుంచి ఇద్దరు మంత్రులు కేంద్రంలో ఉండి విమర్శలు చేయడం తప్ప ప్రమాదం పట్ల ఎలాంటి సహాయ సహకారాలు అందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో పాలుపంచుకుంటున్న బృందాల అధికారుల తో సోమవారం డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఆలీ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్డీఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్ ప్రతినిధులతో టన్నెల్ ఇన్‌లెట్ ఆఫీస్ వద్ద సమీక్షా సమావేశం నిర్వహించారు. కన్వేయర్ బెల్ట్ మరమ్మతులు వేగం చేసి ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని తొలగించేందుకు చర్యలు తీసుకున్నట్టు వివరించారు.